పార్టీ కోసం పని చేసిన వారందరికి సముచితస్థానం

మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్

శంషాబాద్ రూరల్ : పార్టీ కోసం పని చేసిన వారందరికి సముచితస్థానం కల్పిస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేతారక రామారావు హామీ ఇచ్చినట్లు బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు, శంషాబాద్ పట్టణానికి చెందిన మంచర్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం కేటీఆర్‌ను ఆయన నివాసంలో కలిసిన అనంతరం మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసిన వారికి పార్టీలో సముచితస్థాన ం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

రేవతి కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

హిమాయత్‌నగర్,డిసెంబర్ 5: ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని సంధ్య సినిమా థియేటర్‌కు ప్రీమియర్ షో చూసేందుకు వచ్చి తొక్కిసలాటలో మృతి చెందిన రేవతి కుటుంబానికి ఎక్స్ గ్రేషియ చెల్లించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లాఖాద్రీ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్రలు గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అల్లు అర్జున్ అభిమానంతో ప్రీమియర్ షో చూసేందుకు వచ్చిన ఆ కుటుంబం శోక సంద్రంలో మునిగిపోయిందన్నారు. ఆమె మృతికి కారణమైన సంధ్య థియేటర్ యాజమాన్యం,అల్లు అర్జున్‌పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రారంభించారు..తాళం వేశారు

- బోరబండ బస్ టెర్మినల్‌లో అలంకారప్రాయంగా ఏసీ బస్ షెల్టర్
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

బోరబండ బస్ టెర్మినల్‌కు ఆర్టీసీ బస్సులు రోజూ 750-800 ట్రిప్పులు తిరుగుతుంటాయి. వాటిలో వేలాది మంది ప్రయాణికులు రాకపోకలు కొనసాగిస్తుంటారు. ప్రయాణికుల సౌకర్యార్థం అధికారులు అక్కడ ఏడాది క్రితం ఏసీ బస్ షెల్టర్‌ను ఏర్పాటు చేశారు. ఎట్టకేలకు గత జులైలో వందలాది మంది ప్రయాణికుల సమక్షంలో భారీ హంగామాతో బస్‌షెల్టర్‌ను డివిజన్ కాంగ్రెస్ నేతలు ప్రారంభింపజేశారు. స్థానిక కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్‌తో పాటు ఆ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సహా పలువురు ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. తమకు బస్ షెల్టర్‌ను ఏర్పాటు చేసి అందుబాటులో తీసుకొచ్చినందుకు ప్రయాణికులు ఎంతో సంతోషించారు. కాని.. ప్రయాణికుల సంతోషం ఆ ఒక్క రోజు మాత్రమే. ఎందుకంటే ప్రారంభింపజేసిన మరుసటి రోజు నుంచి ఏసీ బస్ షెల్టర్‌కు తాళాలు దర్శనమిస్తున్నాయి. 5 నెలలుగా ఇదే పరిస్థితి. అట్టహాసంగా ప్రారంభించిన నేతలు బస్ షెల్టర్‌కు తాళాలు వేస్తే పట్టించుకోరా అని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా చొరవ చూపి ఏసీ బస్ షెల్టర్‌ను తెరవాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు. -ఎర్రగడ్డ, డిసెంబర్ 5

అక్రమ అరెస్టులు-నిరంకుశ పాలన

కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డ రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ధర్మారెడ్డి

మాజీ మంత్రి హరీష్‌రావు అరెస్ట్‌కు నిరసనగా డెయిరీఫాం చౌరస్తాలో నిరసనలు తెలుపుతున్న ధర్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

బండ్లగూడ, డిసెంబర్ 5: మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు అరెస్ట్‌కు నిరసనగా రాజేంద్రనగర్‌లో బీఆర్ఎస్ నాయకులు డెయిరీఫాం చౌరస్తాలో గూలాబీ జెండాలతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ధర్మారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పాలన కొనసాగుతుందన్నారు.ఇచ్చిన హామీలను నెరవేర్చక పోగా ప్రతిపక్ష ఎమ్మెలేలను అరెస్ట్ చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ప్రీతంరాజ్, గౌతమ్,గిరిబాబు,అశ్వక్,శివ,రామేశ్వర్ రెడ్డి,సారంగపాణి,కమల్,మహ్మద్ ఖాదర్, శ్రీధర్‌రెడ్డి ,ఫజల్ తదితరులు పాల్గొన్నారు.

బండ్లగూడలో....

ప్రతి పక్ష ఎమ్మెల్యేలను ఎదుర్కోవడం చేతకాక కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్ట్‌ల పర్వానికి తేర లేపిందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రావుల కోళ్ల నాగరాజు పేర్కొన్నారు.

ఎస్‌పీఆర్ హిల్స్‌కు ఆర్టీసీ బస్సు

ఆర్టీసీ బస్ ట్రయల్ రన్ నిర్వహిస్తున్న కూకట్‌పల్లి ఆర్టీసీ అధికారులు

జూబ్లీహిల్స్,డిసెంబర్ 5 : రహ్మత్‌నగర్ డివిజన్ ఎస్‌పీఆర్ హిల్స్‌కు బస్సు సౌకర్యం కల్పించేందుకు ఆర్టీసీ అధికారులు ట్రయల్ రన్ నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ఈ విషయమై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఇటీవల వినతిపత్రం ఇచ్చిన నేపథ్యంలో కూకట్‌పల్లి ఆర్టీసీ అధికారులు ఇక్కడ పర్యటించారు. కార్మికనగర్ నుంచి శ్రీరాంనగర్ మీదుగా ఎస్‌పీఆర్ హిల్స్‌కు ఆర్టీసీ బస్ ట్రయల్ రన్ విజయవంతంగా నిర్వహించారు. ఎస్‌పీఆర్ హిల్స్‌కు ఆర్టీసీ బస్సు రావడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

దుర్గానగర్ చౌరస్తాలో గజిబిజి ప్రయాణం

సమస్యను పరిష్కరించాలని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌కు వినతి

మైలార్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 5: దుర్గానగర్ చౌరస్తాలో ఆరాంఘర్ వైపు యూ టర్న్ తీసుకుంటునప్పుడు సిగ్నల్ సమయాన్ని పెంచాలని బీజేపీ నాయకుడు మురళీధర్ రెడ్డి ట్రాఫిక్ పోలీస్ అధికారులను కోరారు. ఈ మేరకు రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ట్రాఫిక్ లైట్లలో సెకన్ల గణన ప్రదర్శన లేకపోవడంతో వాహనదారులు ఇష్టానుసారంగా ప్రయాణించడంతో తరచు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. కొందరు వాహనదారులు రెడ్ సిగ్నల్ పడినా వెళ్తున్నారన్నారు. దీంతో గ్రీన్ సిగ్నల్ వైపు వెళ్లే వారు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రధానంగా బాబుల్‌రెడ్డినగర్ నుంచి ఆరాంఘర్ చౌరస్తా వైపు(యూ టర్న్) వెళ్లే వారికి సిగ్నల్ సంఖ్య లేకపోవడంతో ఇబ్బందిపడుతున్నారన్నారు. ఈ సమస్యలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. దీనికి ఇన్‌స్పెక్టర్ సానుకూలంగా స్పందించారని సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, మహేందర్‌రెడ్డి తదితరులున్నారు.

విద్యార్థులకు కెరియర్‌పై స్వచ్ఛంద సంస్థల అవగాహన

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ శారదా ధామంలో విద్యార్థులకు రౌండ్‌టేబుల్,పీఅండ్‌జీ శిక్ష హ్యాపినెస్ అవర్స్ సంస్థలు ద్విదశాబ్ది పూర్తి చేసుకున్న సందర్భంగా కెరియర్ గైడ్‌లెన్స్‌పై అవగాహన కల్పించారు.కంప్యూటర్ విద్య,పోటీ పరీక్షలు,సైన్యంలో ఎంపిక, బ్యాంకింగ్ రంగం వంటి అనేక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కాల్టెక్,అంబాలీస్,శారదా ధామము కార్యదర్శి బోడ్డు శ్రీనివాస్,రవీంద్ర శర్మ,సుదర్శన్‌రెడ్డి,రామోజు భిక్షపతి,మధుసుదన్,సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

– బండ్లగూడ, డిసెంబర్ 5

ట్రాన్స్‌కో సీఎండీతో..

ట్రాన్స్‌కో సీఎండీ.కృష్ణభాస్కర్‌ను తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్-1535 ప్రతినిధులు గురువారం మర్యాదపూర్వంగా కలిశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంస్థకు చెందిన ఉద్యోగులు ఆశిస్తున్న అంశాలను యూనియన్ అధ్యక్షుడు కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి కృష్ణభాస్కర్ దృష్టికి తీసుకెళ్లారు. సంస్థకు మంచి పేరు వచ్చే విధంగా ఉద్యోగులు కృషి చేస్తున్నారని వివరించారు. శ్రీనివాస్‌రెడ్డితో పాటు యూనియన్ కార్యదర్శి బండారి నాగేష్, గూడ శ్రీనివాస్‌చారి, ఆనంద్‌కుమార్, దామెర శ్రీనివాస్, సలీమ్, అబ్దుల్ ఖాదర్, వంశీ, ప్రవీణ్, ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు. – ఎర్రగడ్డ,

రేపు ఆటోల బంద్‌ను విజయవంతం చేయాలి

మైలార్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 5: ఆటో, క్యాబ్, ట్యాక్సీ డ్రైవర్ల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 7న జరిగే రాష్ట్రవ్యాప్త బంద్‌లో అందరు పాల్గొని విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జాజాల రుద్రకుమార్ కోరారు. ఈ మేరకు ఆరాంఘర్ చౌరస్తాలో బంద్ పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో కొత్త ఆటోలకు పర్మిషన్ ఇవ్వాలన్నారు. నష్టపోతున్న ఆటో, టాటా ఏసీ, క్యాబ్, డ్రైవర్‌లను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

బంద్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రంగారెడ్డి జిల్లా ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జాజాల రుద్రకుమార్ తదితరులు.

ఈ కార్యక్రమంలో భాస్కర్, ఇమ్రాన్, శ్రీను, కాలే రాజు, రఫీ, జాంగిర్, నరేష్, అప్జల్ తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ మార్కెటింగ్‌లో విస్తృత అవకాశాలు

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 5: విద్యార్థులకు డిజిటల్ మార్కెటింగ్ రంగంలో విస్తృత ఉపాధి అవకాశాలున్నాయని బయోలాజికల్ ఈ లిమిటెడ్ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ జనరల్ మేనేజర్ విజయ్ అమృత్‌రాజ్ అన్నారు. ప్రస్తుతం డిజిటల్ మార్కెటింగ్ అతి వేగంగా విస్తరిస్తున్నదని, సోషల్ మీడియా, డిజిటల్ మీడియా రంగాల్లో సృజనాత్మక నైపుణ్యాలు కలిగిన వారు ఉన్నత స్థాయికి చేరుకుంటారని ఆయన పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగంలో 'కార్పొరేట్ కమ్యూనికేషన్స్ ఇన్ మల్టీ నేషనల్ కంపెనీస్' అనే అంశంపై జరిగిన సెమినార్‌లో విజయ్ అమృత్‌రాజ్ పాల్గొని మాట్లాడారు.

సుభాకాంక్షలు: రాజేంద్రగనర్ తహసీల్దార్ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఈవీఎంలను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా నారాయణరెడ్డిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాములు, నాయకులు వై.శ్రీధర్, ధనంజయ్, కలేద్, ప్రీతం రాజు, నవీన్, రియాజ్ తదితరలు పాల్గొన్నారు. – బండ్లగూడ,డిసెంబర్ 5

కుటుంబ సభ్యులకు అప్పగింత

మైలార్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 5: మతిస్థిమితం లేని ఓ వ్యక్తి రోడ్డుపై తిరుగుతుండడంతో అతడి వివరాలను రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు తెలుసుకొని కుటుంబ సభ్యులకు అప్పగించారు. పోలీసుల వివరాల ప్రకారం హైదర్‌గూడ పి.వి.నర్సింహరావు ఎక్స్‌ప్రెస్‌వేపై విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ హోంగార్డు రవికుమార్‌కు మతిస్థిమితం లేని వ్యక్తి ఫ్లై ఓవర్‌పై కనిపించాడు. వెంటనే అతడి వద్దకు వెళ్లి వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నించగా అతడు మతిస్థిమితంలేని వ్యక్తిగా తెలిసింది. దీంతో రవికుమార్ అతడిని తన కుటుంబ సభ్యులకు అప్పగించేందుకు వివిధ స్టేషన్‌లకు ఫొటోలు పంపించడంతో మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలం చపాల్‌పల్లికి చెందిన వెంకటయ్య కుమారుడు శ్రీనివాస్(20)గా గుర్తించారు. దీంతో గురువారం కుటుంబ సభ్యులను పిలిపించి శ్రీనివాస్‌ను అప్పగించారు. దీంతో శ్రీనివాస్ కుటుం బ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

డబుల్ ఇండ్ల పట్టాలు పంపిణీ

జూబ్లీహిల్స్, డిసెంబర్ 5 : రహ్మత్‌నగర్ డివిజన్ కమలానగర్ డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులకు గురువారం హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అర్హులలో మిగిలిపోయిన 44 మంది లబ్ధిదారులకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్‌లు మేయర్ గద్వాల విజయలక్ష్మి, స్థానిక కార్పొరేటర్ సీఎన్ రెడ్డితో కలిసి పట్టాలు పంపిణీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహ్మత్‌నగర్ డివిజన్ కమలానగర్‌లో రూ.17.85 కోట్లతో 210 డబుల్ బెడ్‌రూం గృహాల నిర్మాణం చేపట్టారు. ఐదు దశాబ్దాలుగా ఇరుకైన గదుల్లో ఇక్కట్లు పడ్డ బస్తీ వాసులకు ఇంద్ర భవనాల్లాంటి రెండు పడకగదులతో ఈ డిగ్నిటీ హౌసింగ్ కాలనీ నిర్మించి పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, నాటి ఆర్డీఓ దశరథ్ సింగ్ రాథోడ్, తహసీల్దార్ నయీముద్దీన్‌లు పలుమార్లు గ్రామసభలు నిర్వహించి బహిరంగ విచారణ చేపట్టారు. దీంతో డబుల్ బెడ్‌రూమ్‌ల కోసం నాడు ఇంటి స్థలాలు ఇచ్చిన లబ్ధిదారులకు న్యాయం జరిగింది. కమలానగర్ డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారుల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వెంకట్, డిప్యూటీ మేయర్ శ్రీలత, ఆర్డీవో సాయిరామ్, తహసీల్దార్ నయాముద్దీన్‌లు పాల్గొన్నారు.

కమలానగర్ డబుల్ లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కార్పొరేటర్ సీఎన్ రెడ్డి తదితరులు

యువతి అదృశ్యం

శోభకుమారి (ఫైల్)

మైలార్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 5: ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ యువతి అదృశ్యమైన ఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బిహార్ రాష్ట్రానికి చెందిన భార్యాభర్తలు మౌలాదేవీ, బబ్లూరామ్ కాటేదాన్ ప్రాంతంలో కూలీ పని చేసుకుంటు నివాసం ఉంటున్నారు. వీరికి శోభకుమారి(19) సంతానం. బాదంపుడ్ బిస్కెట్ కంపెనీలో శోభకుమారి కార్మికురాలిగా పని చేస్తుంది.

ఈ నెల 2న ఉదయం లేచి చూడగా ఇంట్లో లేకపోవడంతో బంధువులు, స్నేహితులు, చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా ఎలాంటి ఆచూకీ లభించలేదు. దీంతో మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

పిచ్చి మొక్కల తొలగింపు

బండ్లగూడ,డిసెంబర్ 5:బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పార్కులలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు.గురువారం వీరబ్రహ్మేంద్ర స్వామి కాలనీ,జాహ్నవి ఎన్‌క్లేవ్ కాలనీలలోని పార్కులలో పిచ్చి మొక్కలను తొలగించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ప్రతినిధి సురేష్‌గౌడ్,కార్పొరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి కృషి



మల్కారం సహకార సంఘం కార్యాలయంలో రైతులకు చెక్కులు పంపిణీ చేస్తున్న చైర్మన్ సతీష్, తదితరులు

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 5 : రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరక్టర్, మల్కారం సహకార సంఘం చైర్మన్ బుర్కుంట సతీష్ తెలిపారు. గురువారం శంషాబాద్ మండలంలోని మల్కారం సహకార సంఘం పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 17 మంది రైతులకు రూ. 96 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి సహకార సంఘం కృషి చేస్తుందని వివరించారు. రైతులకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా చేయాలనే లక్ష్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం కోట్ల రూపాయల ఇచ్చి ఆదుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సహకార సంఘం డైరక్టర్లు హిరేకార్ శివాజీ, కృష్ణారెడ్డి, ఆయా గ్రామాల రైతులు ఈసీవో సురేందర్ పాల్గొన్నారు.

భారత్‌లోనే అధికంగా సేంద్రియ వనరులు

వ్యవసాయ యూనివర్సిటీ, డిసెంబర్ 5 : ప్రపంచ నేల దినోత్సవాన్ని పురస్కరించుకొని కొండాలక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన యూనివర్సిటీ పరిధిలోని రాజేంద్రనగర్ కళాశాలలో గురువారం అసోసియేట్ డీన్ పి. ప్రశాంత్ మాట్లాడుతూ.. జీవకోటి మనుగడకు నేల పరిరక్షణ ఎంతో అవసరమన్నారు. భూమి పరిరక్షణతోనే నీరు, గాలి స్వచ్ఛంగా ఉంటుందన్నారు. ప్రపంచంలోనే ఇప్పటికీ భారత్‌లోనే సేంద్రియ వనరులు అధికంగా ఉన్నాయన్నారు. విశాలమైన అటవీ ప్రాంతం, ఎర్ర, ఇసుక , నల్ల నేలలు వ్యవసాయ అనుబంధ రంగాలకు ప్రధానంగా ఉద్యాన పంటల సాగుకు అనుకూలంగా ఉన్నాయన్నారు. ప్లాస్టిక్, పొల్యూషన్ నివారిస్తూ అధిక పంటలు పండించవచ్చన్నారు. అడవులను కాపాడడం వల్ల నేల కోతకు గురికాదని, వర్షాకాలంలో అడవుల నుంచి చెరువు, కుంటలకు చేరే నీటిలో సేంద్రియ పోషకాలు అధికంగా ఉంటాయన్నారు. డా. కళాధర్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నేల పరిరక్షణపై అవగాహన కల్పించారు. థాయిలాండ్ హెచ్ఎం రాజు భూమిబోల్ అదుల్యా దేజ్ పుట్టిన రోజు సందర్భంగా ప్రపంచ నేల దినోత్సవంగా ప్రతి ఏడాది జరుపుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి సంతోషిణి, లావణ్య, నిరోష, మమత, శ్రీనివాస్, శ్రీరాములు , బోధన , బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

సారవంతమైన నేలలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

సారవంతమైన నేలలోనే అధిక దిగుబడులు

మండల వ్యవసాయ అధికారి శ్వేత

శంషాబాద్ రూరల్: సారవంతమైన నేలలోనే అధిక దిగుబడులు వస్తాయని మండల వ్యవసాయ అధికారి శ్వేత తెలిపారు. గురువారం శంషాబాద్ మండలంలోని రైతు వేదికలో ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సారవంతమైన నేలలోనే అధి క దిగుబడులు వస్తాయని అందుకోసం రైతులు వారి భూముల్లో భూసార పరీక్షలు నిర్వహించుకొని పంటలు సాగు చేయాలని సూచించారు. వరి, మొక్కజొన్న పంటలతో పాటు పామాయిల్ పంటలు సాగుచేసుకోవాలని సూచించారు. పామాయిల్ సాగు చేసిన రైతులకు అవసరమైన సబ్సిడీలు వ్యవసాయశాఖ నుంచి అందిస్తామని వివరించారు. కార్యక్రమంలో విస్తారణ అధికారి సురేష్‌రెడ్డి, రైతులు కొత్తనవీన్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, కృష్ణారెడ్డి పలువురు రైతులు పాల్గొన్నారు.



పామాయిల్ పంటల కరపత్రాలను విడుదల చేస్తున్న వ్యవసాయ అధికారి శ్వేత, రైతులు

గుర్తు తెలియని వ్యక్తి

మృతదేహం లభ్యం

మణికొండ, డిసెంబర్ 5: గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 3న కోకాపేట్ ఆర్ఆర్ఆర్ వైన్స్ ప్రాంతంలో 35 ఏండ్ల వ్యక్తి రోడ్డుపై తాగిన మైకంలో సిమెంట్ రాయిపై పడడంతో తలకు, ముక్కు, నోటికి బలమైన గాయాలై కింద పడి ఉన్న వ్యకిని వెంటనే ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారన్నారు. మృతుడి వివరాలు తెలుసుకునేందుకు స్థానికంగా వాకాబు చేసినా ఎలాంటి ఆచూకీ లభించలేదన్నారు. పంచనామా నిర్వహించి మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతుడి సంబంధికులు ఎవరైనా ఉంటే నార్సింగి పోలీసులను ఆశ్రయించాలని కోరారు.

ఆదుకోండి: ఏపీలోని శ్రీకాకుళం జిల్లా మెళియాపుట్టి మండలం చాప్రా గ్రామానికి చెందిన సుమన్ అనే కార్మికుడు ఎల్లారెడ్డిగూడ జయప్రకాష్‌నగర్‌లోని ఓ భవనంలో ప్లంబింగ్ పనులు చేస్తుండగా మూడంతస్తుల పైనుంచి పడి దవాఖాన పాలయ్యాడు. ఆ భవన యజమాని లక్ష రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకున్నాడు. వెంటిలేటర్‌పై చావుబతుకుల మధ్యణ్ణ కార్మికుడికి మధురానగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తనతో కలిసి తనతో శిక్షణ పొందిన బ్యాచ్‌మెట్స్, కాలనీలు, సంక్షేమ సంఘాల అసోసియేషన్ల గ్రూపుల్లో క్రౌడ్ ఫండింగ్ ద్వారా నేరుగా కార్మికుడి కుటుంబానికి చేరేలా డబ్బును సేకరిస్తున్నారు. కార్మికుడు సుమన్ వైద్యానికి అవసరమైన డబ్బును ఉదారంగా సాయం చేయాలనుకునే దాతలు తన ఫోన్‌పే, గూగుల్ పేలకు 9676860619 ఫోన్ నెంబర్‌కు తోచినంత సాయం చేసి ఆదుకోవాలని అతడి భార్య కోరుతున్నది.

– వెంగళరావునగర్

పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపనకు

భారీగా తరలిరావాలి

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 5 :పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపనకు భక్తులు భారీగా తరలిరావాలని కౌన్సిలర్ బండిభాగ్యలక్ష్మీశ్రీకాంత్ యాదవ్ తెలిపారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రాళ్లగూడ 13వ వార్డులో స్థానిక కౌన్సిలర్ బండిభాగ్యలక్ష్మీశ్రీకాంత్‌యాదవ్ ఆధ్వర్యంలో పోచమ్మ దేవాలయం నూతనంగా నిర్మాణం చేపట్టారు. విగ్రహాప్రతిష్టాపన కార్యక్రమం శుక్రవారం ఉదయం 8 : 44 నిమిషాలకు వేదపండితులు నిర్వహిస్తారని భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

PUBLIC NOTICE

This is to inform the public that my client, Mr. Dasari Ravindra Krishna of Hyderabad, has lost the following original Sale Deed documents while traveling by bike between Madhapur and Jubilee Hills. A report was filed at Jubilee Hills Police Station, Hyderabad, on August 3, 2024.

Details of Lost Documents:

1. Registered Lease Deed 2474/2009 dated 28-07-2009 (SRO, Saroornagar): Residential House at 11-15-110/5, FNo. 403, Sumadhura's Pride, Saroornagar, Telangana.
2. Registered Lease Deed 4773/2016 dated 26-04-2016 (SRO, Bhongir): Open Plot No. 104 in Sy. Nos. 15, 15/A, 15/AA/1, 22, 22/A, 22/AA/1, 22/AA/3, 233 & 234/A at Chinnakandukur & Thallagudem Village, Yadagirigutta Mandal, Telangana.

If found, please return them to: Flat No. 403, CRS Estates, Sri Sai Nagar, Ayyappa Society, Madhapur, Hyderabad. Mobile: 8187834739.

The public is cautioned against misuse of these documents. My client disclaims responsibility for any illegal activities involving them.

Sd/-
B. Raghunath Reddy, Advocate
Office at # A 3-620, Janapriya Sitara, Sadhana Vihar Colony, Kapra, Hyderabad.
Cell : 9966607200
Date: 02-12-2024
Place: Hyderabad